Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు
rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 107 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)
గురువారం, 30 - 10 - 2025
94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015




## మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏరియల్ విజిట్

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుఫాన్ బాధితులను పరామర్శ





**అమరావతి, (రాజధాని వార్తలు):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, ఓడలరేవులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుఫాన్ బాధితులను పరామర్శించారు. పునరావాస కేంద్రాల్లోని నిర్వాసిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, 25 కేజీల బియ్యం, ఒక్కో కుటుంబానికి రూ.3 వేల చొప్పున సాయం అందించారు.
అనంతరం అరగట్లపాలెం, బెండమూరు లంక గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను సీఎం చంద్ర బాబు పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం ఆదుకుం టుందని భరోసా ఇచ్చారు.

# రైతులకు రిటర్నబుల్ ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ తుది దశకు చేరుకొంది : మీడియాతో మంత్రి నారాయణ



**అమరావతి, (రాజధాని వార్తలు):** అమరావతి రైతులకు ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్లపై కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా పోస్టులు పెడుతున్నారు. రైతులకు రిటర్నబుల్ ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ దాదాపు తుది దశకు చేరుకొంది. ల్యాండ్ పూలింగ్ కింద మోట్ 30,635 మంది రైతులకు 34,911.23 ఎకరాలు కేటాయించాల్సి ఉంది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటివరకూ 2727 మంది రైతులకు 3188 ఎకరాల్లో ప్లాట్ ల కేటాయింపు పూర్తయింది. ఇంకా 991 మంది రైతులకు 719 ఎకరాలు మాత్రమే ప్లాట్‌లు కేటాయించాల్సి ఉంది. రిటర్నబుల్ ప్లాట్‌లలో ఇంకా 2501 మందికి 8441 ప్లాట్‌లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది. వివిధ కారణాలతో రిజిస్ట్రేషన్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. రైతులతో మాట్లాడి పెండింగ్ రిజిస్ట్రేషన్ లు పూర్తి చేస్తున్నాం. రాబోయే నాలుగు నెలల్లో ప్లాట్ ల కేటాయింపు, రిజిస్ట్రేషన్‌లు మొత్తం పూర్తి చేస్తాం. సాంకేతిక సమస్యలతో 484 మంది రైతులకు 3.15 కోట్ల కౌలు చెల్లింపులు పెండింగ్ ఉంది. రైతులకు అవాస్తవాలు చెప్పి గందరగోళానికి గురి చేయవద్దు.

# భారత్ - చైనా చర్చలు.. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి



**ఢిల్లీ:** భారత్ – చైనా సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పడానికి ఇరు దేశాల మధ్య సైనిక చర్చలు జరిగినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. చుషుల్–మోల్డో సరిహద్దుల్లో ఈనెల 25న భారత్ భూభాగంలో చర్చలు జరిగినట్లు తెలిపింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా.. ఏడు ఘర్షణ పాయింట్ల నుంచి ఇరు వైపులా.. సైన్యాన్ని పూర్తిగా తొలగించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఐదు పాయింట్ల నుంచి.. పెట్రోలింగ్ పునఃప్రారంభమైందన్నారు. తూర్పు లడఖ్‌లోని సరిహద్దుల్లో ఉద్రిక్తత పూర్తిగా తగ్గిందని విదేశాంగ శాఖ అధికారులు స్పష్టం చేశారు. భారత్–చైనా సరిహద్దు ప్రాంతాల్లో సంయుక్తంగా శాంతిని కాపాడేందుకు అంగీకరించారని విదేశాంగ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ చర్చల విషయాన్ని తాజాగా భారత ప్రభుత్వం కూడా ధ్రువీకరించింది. సరిహద్దుల్లో సమస్యల పరిష్కారం, స్థిరీకరణ తీసుకొచ్చే దిశగా చర్యలు చేపట్టేందుకు ఇరు దేశాలు అంగీకరించాయని పేర్కొంది. ఈ చర్చలు స్నేహపూర్వక, సంతోషకరమైన వాతావరణంలో జరిగాయని వెల్లడించింది. ఈ సమావేశంలో కార్ప్స్ కమాండర్ స్థాయి అధికారులు, జనరల్ స్థాయి ప్రత్యేక అధికారులు హాజరయ్యారు. 2025 ఆగస్టు 19న జనరల్ స్థాయి ప్రత్యేక అధికారుల 24వ చర్చల తర్వాత పశ్చిమ కమాండ్‌లో జనరల్ లెవల్ మెకానిజం కోసం జరిగిన తొలి భేటీ ఇదే అని విదేశాంగ శాఖ అధికారులు పేర్కొన్నారు. 2024 అక్టోబర్‌లో జరి గిన 22వ రౌండ్ కార్ప్స్ కమాండర్ స్థాయి సమావేశం తర్వాత పురోగతిని ఈ సమావేశంలో ఇరుపక్షాలు సమీక్ష జరిపాయని తెలిపారు. గత ఏడాది చర్చల తర్వాత.. ఇప్పటి వరకు సరిహద్దు ప్రాంతాలలో శాంతియుత వాతావరణం కొనసాగుతోందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న శాంతిని కొనసాగించేందుకు.. ఏవైనా సమస్యలు వస్తే ఇరు దేశాలు ఏకాభిప్రాయానికి వచ్చి పరిష్కరించుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు భారత్–చైనా విదేశాంగ శాఖలు వెల్లడించాయి.


# అన్ని రేషన్ షాపులకు నిత్యావసర సరుకులు.. పవన్ ట్వీట్



**అమరావతి, (రాజధాని వార్తలు):** తుపాను ప్రభావిత ప్రాంత ప్రజలకు నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తుపాను బాధిత కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యాన్ని ఉచితంగా ఇవ్వాలని ఆదేశించింది. నిత్యావసర సరుకుల పంపిణీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి, ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులకు నిత్యావసరాలను ఉచితంగా అందించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమైందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించిన విధంగా అధికార యంత్రాంగం నిత్యావసరాలను సమకూర్చిందని చెప్పారు. బియ్యం 25 కేజీలు (మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీలు), కందిపప్పు కేజీ, పామాయిల్ ఒక లీటర్, ఉల్లిపాయలు కేజీ, బంగాళాదుంపలు కేజీ, పంచదార కేజీ చొప్పున అందిస్తారన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలను అనుసరించి ఆ శాఖ అధికార యంత్రాంగం అన్ని రేషన్ షాపులకు వీటిని చేర్చిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని 14,415 రేషన్ షాపుల్లో 1 లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం, 3424 మెట్రిక్ టన్నుల పంచదారతో పాటు ఇతర నిత్యా వసరాలను పంపిణీకి సిద్ధంగా ఉంచారన్నారు. నిత్యావసరాల విష యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారని చెప్పారు. హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి సత్య అనగాని సహాయ చర్యలను, ఆహారం, నిత్యావసరాల పంపిణీని సమన్వయం చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

# మొంథా తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో సచివాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ టెలీకాన్ఫరెన్స్

## - టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న హోంమంత్రి అనిత, సీఎస్ కె.విజయానంద్, ఆర్టీజీ సెక్రటరీ కాటంనేని భాస్కర్




**అమరావతి, (రాజధాని వార్తలు):** టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి లోకేష్ మాట్లాడుతూ వచ్చే 48 గంటల పాటు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి. వర్షాలతో రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ తగిన చర్యలు చేపట్టాలి. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో గృహాలు, వాణిజ్య సముదాయాలకు వంద శాతం విద్యుత్‌ను పునరుద్ధరించాలి. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించండి. మొంథా తీవ్ర తుఫాను ప్రభావంతో జరిగిన ప్రాణ నష్టం, దెబ్బతిన్న నిర్మాణాలను నివేదించండి. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువ గట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అందుబాటులో ఉంచాలి. పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టండి. మత్స్యకారులు, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరకులను పంపిణీ చేయాలి.



## రాజధాని అమరావతిలో ఐనవోలు గ్రామ పరిధిలో ఉన్న విట్ యూనివర్సిటీ భవన సముదాయం

# ఘనంగా ప్రజా అభిమాన నాయకుడు రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు





**భద్రాచలం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర మంత్రివర్యులు, పేదింటి నేస్తం, ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా భద్రాచల పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ నేతృత్వంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. స్థానిక సరోజినీ వృద్ధాశ్రమంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా .డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరు కావడం జరిగింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం రోజున భద్రాచలంలో సేవా కార్యక్రమాలు దొడ్డిపట్ల కోటేశ్ నిర్వహించడం ఆనవాయితీగా మారింది,గత కొన్ని సంవత్సరాలుగా శీనన్న జన్మదిన వేడుకలలో భాగంగా భద్రాచలంలోని పలుకు ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు కడుపునిండా అన్నం పెట్టి శీనన్న మీద ఉన్న అభిమానాన్ని ఈ విధంగా చాటుకుంటున్నారు.ఈరోజు సరోజినీ వృద్ధాశ్రమంలో జరిగినటువంటి సేవా కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, జబర్దస్త్ ఫెమ్ రాజమౌళి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ పాల్గొని కేకును కట్ చేసి శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోటేష్ సారధ్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో తెల్లం వెంకటరావు చేతుల మీదుగా వృద్ధుల కొరకు ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ పేదల పక్షపాతిగా, పేదల అభ్యున్నతి ధ్యేయంగా వారి అవసరాలను తీరుస్తూ రాజకీయంలో ముందుకు కొనసాగుతున్నటువంటి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను వృద్ధులు, పెద్దవారి మధ్య జరుపుకోవాలని చాలా ఆనందదాయకమని ఇలాంటి కార్యక్రమాలు గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహించడం ద్వారా మేము కూడా శ్రీనన్న బాటలో పేదలకు సహాయ పడేందుకు ముందుకు సాగుతున్నట్టు వారు తెలిపారు. ఈ వృద్ధాశ్రమాలలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరి ఆశీస్సులు శీనన్నకు ఎల్లవేళలా తోడు ఉండాలని కోరుకున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరేళ్ళ వెంకటేష్, ఆర్.జి సోషల్ మీడియా కొత్త శ్రీనివాస్, నిట్ట రాజు, ఎండి జిందా, గాడి విజయ్, బీమవరపు వెంకట్ రెడ్డి, నర్ర రాము, ఎండి నవాబ్, ధనకొండ ప్రసన్న, పూలగిరి నాగేంద్ర, ఆకుల వెంకటరమణ, పూనెం క్రిష్ణ, చిట్టిమల్ల వికాస్, చర్ల మండల కాంగ్రెస్ నాయకులు ఇందుల బుచ్చిబాబు, ఇందుల రమేష్, గౌతమ్, శేషు, మల్లీ, శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన చిన్న శ్రీను



**ఆనందపురం, (రాజధాని వార్తలు):** మెంథాన్ తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ఆనందపురంలో మంగళవారం తుఫాన్ ప్రభావిత ప్రాంతాలైన తర్లువాడ పంచాయతీ, పేకేరు, సిర్లపాలెం గ్రామాల్లో భీమిలి నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు పర్యటించారు. పర్యటనలో బాగంగా ఆయన భారీ ఎత్తున పోటెత్తిన వరద ధాటికి కుసులవాడ గెడ్డకు గండిపడిన ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం వర్షాలు వలన నష్టపోయి ఎలాంటి ఆధారం లేని పేదలకు నిత్యావసర సరుకులు అందించారు. తుఫాన్ ప్రభావం ఉన్న అన్ని రోజులు నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలకు అవసరమగు ఏర్పాట్లు చేయాలని మరీ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు గుడిసేల్లో పెంకు ఇళ్ళల్లో నివశించే వారికి పురావాసు కేంద్రాలు ఏర్పాటు చేసి తరలించే చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితుల్లో తనకు సమాచారం అందిస్తే నేను మీకు అందుబాటులో ఉంటానని సూచించారు. ఈ పర్యటనలో ఆనందపురం మండలం పార్టీ అధ్యక్షులు బంక సత్యం, వైస్ యంపిపి పాండ్రంగి శ్రీను, నాయకులు శినగం దాము, కోరాడ ముసలి నాయుడు, వర్కింగ్ కమిటీ అద్యుక్షులు మజ్జి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇనమడుగు పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

## - నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే - ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అధికారులకు, నాయకులకు దిశా నిర్దేశం









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరద బాధిత పునరాస కేంద్రాన్ని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పరిశీ లించారు. బాధితుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న 42 కుటుం బాలకు చెందిన 91 మందికి ఆమె భోజనం, పండ్లు, టూత్ పేస్టు, సబ్బులతో కూడిన కిట్లు మరియు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో మొంథా తుఫాను విపత్తును ఎదుర్కొనేందుకు అధికారులు మరియు నాయకులు సమిష్టిగా కృషి చేస్తున్నారని చెప్పారు. అధికారులకు తోడుగా ఉంటూ ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడంలో అండగా నిలుస్తున్న నాయకులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభినందించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్నా పరివాహక ప్రాంత గ్రామాల లోని కరకట్టలకు నిధులు మంజూరు చేశారన్నారు. ఇప్పటికే చాలా చోట్ల మొదల య్యాయన్నారు. ప్రజలు ఎటువంటి భయాందోళనకు గురి కావద్దని, బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సుబ్బయ్య, ఎంపీడీఓ శ్రీహరి, ఇరిగేషన్ ఏఈ పెంచలయ్య, డెల్టా చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, టిడిపి కోవూరు మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఇంత మల్లారెడ్డి ఎంపీటీసీ సునీల్ రెడ్డి అంకయ్య పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావంతో మహిళ మృతి - మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ




**మామిడికుదురు, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, మాఖనపాలెం గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావంతో తాడిచెట్టు విరగిపడి వీరవేణి అనే మహిళ దురదృష్టవశాత్తు మృతి చెందారు. ఈ ఘటనపై పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబాన్ని ఎమ్మెల్యే స్వయంగా పరామర్శించి కుటుంబానికి ఓదార్పు అందించారు. మృతురాలికి సంబంధించిన కుటుంబానికి ప్రభుత్వం అన్ని సహాయ సహకారాలు అందిస్తుందని, తుఫాను కారణంగా నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మొంథా తుఫాన్ ప్రభావం మన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జిల్లాలో ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి. అత్యవసర పరిస్థితులు తప్ప ఇంటి బయటకు రాకండి. ఎలాంటి విపత్తు పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అందరూ ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా సహకరించాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తుఫాన్ పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న మహిళలు, గర్భిణులు, బాలింతలు చిన్నపిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలి

## - జిల్లా ప్రత్యేక అధికారి, సీనియర్ ఐ ఎ ఎస్ అధికారి ఎన్.యువరాజ్







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తుఫాన్ పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న మహిళలు, గర్భిణులు, బాలింతలు చిన్నపిల్లల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి, సీనియర్ ఐ ఎ ఎస్ అధికారి ఎన్.యువరాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుండి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలసి సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుఫాను పునరావాస కేంద్రాల్లోని వసతుల గురించి అధికారుల ద్వారానే కాకుండా, అందులో ఆశ్రయం పొందుతున్న వారితో నేరుగా మాట్లాడారు. మంచినీటి సౌకర్యం, అల్పాహారం, భోజన వసతి, పాలు తదితర వసతులు అందుతున్న వైనం గురించి స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు. ఎవరూ అధైర్య పడవద్దని, ప్రభుత్వం మీకు అన్ని విధాల అండగా ఉంటుందని ప్రత్యేకాధికారి యువరాజ్ తెలిపారు ఈ సందర్భంగా ఆశ్రయం పొందుతున్న వారు సౌకర్యాల కల్పన పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ తమకు అన్ని సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ, భారీ వర్షాలు నమోదవుతున్న పరిస్థితుల్లో జిల్లాలో ఎటువంటి నష్టం లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులకు గండ్లు పడే అవకాశం ఉంటే పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షానికి పూర్తిగా నిండిన చెరువుల వద్ద పోలీసు, రెవెన్యూ, పంచాయతీ అధికారులు గస్తీ ఉంటూ సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. చెరువులకు గండ్లుపడే అవకాశం ఉండే లోతట్టు ప్రాంతాల ప్రజలను సమీపంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పంచాయతీ సిబ్బంది పునరావాస కేంద్రాల వద్ద శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాలను అత్యంత పరిశుభ్ర వాతావరణంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సమీప జిల్లాలలోని ప్రాజెక్టుల నుంచి మన ప్రాజెక్టులకు వస్తున్న వరద నీటిని అంచనా వేసి, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షం ఆగిన వెంటనే గ్రామాల్లోని రోడ్లపై నీరు, బురద లేకుండా పంచాయతీ, అగ్నిమాపక శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పట్ల ముందుచూపుతో స్పందించే నాయకుడు మన మంత్రివర్యులు పొంగూరు నారాయణ


## - మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజల్లో అప్రమత్తత కల్పించిన 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో నెల్లూరు సిటీ 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ డివిజన్‌లోని ప్రతి ఏరియాను స్వయంగా సందర్శించారు. ప్రజలతో మాట్లాడి తుఫాన్ పరిస్థితులు, జాగ్రత్త చర్యలు గురించి వివరించి, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాంతంలోని చెట్లు, పాత భవనాలు, గోడలు పరిశీలించి, ఎటువంటి ప్రమాదం సంభవించకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే డ్రైన్ల పరిశీలన సమయంలో కొన్ని చోట్ల బ్లాక్ అయిన ప్రదేశాలను గుర్తించి, వెంటనే శానిటేషన్ ఎస్ఐ అశోక్‌ని ఫోన్ ద్వారా సంప్రదించి శుభ్రపరిచే చర్యలు చేపట్టించారు. పొట్లూరి రామకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తుఫాన్ సమయంలో ఇంటి బయటకు రావద్దు. విద్యుత్ పరికరాలు వాడేటప్పుడు జాగ్రత్త వహించండి. అధికారిక సమాచారాన్నే నమ్మండి. "ప్రజల భద్రతకే ప్రాధాన్యం ı ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నాను" అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ చెంగయ్య, యూనిట్ ఇంచార్జ్ రెహమాన్, పిల్ల ప్రసాద్, ఆర్కాట్ శ్రీను, మెడ్ శ్రీను, చంద్ర, గిరి తదితరులు పాల్గొన్నారు.

# బొండపల్లి, గజపతినగరం తహసిల్దార్ కంట్రోల్ రూమ్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

**- గరుడబిల్లి గ్రామ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని, భోజన వసతులను పర్యవేక్షించిన బొండపల్లి తహసీల్దార్ డోలా రాజేశ్వరరావు**





**గజపతినగరం/ బొండపల్లి, (రాజధాని వార్తలు):** గజపతినగరం, బొండపల్లి తహసీల్దార్ కార్యాలయాలలో గల కంట్రోల్ రూమ్‌లను జిల్లా కలెక్టర్ ఎస్.రామసుందరరెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోంత తుఫాన్ తీవ్రత దృష్ట్యా కార్యాలయాల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని తగు సూచనలు చేశారు. బొండపల్లి తహసీల్దార్ కార్యాలయం కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసే సమయంలో మండల తహసీల్దార్ డోలా రాజేశ్వరరావు మండలంలోని గరుడబిల్లి గ్రామం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి గ్రామస్తులను తరలిస్తూ, పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారికి ఏర్పాటు చేసిన భోజన వసతులను పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు. మంగళవారం రాత్రి మోంత తుఫాన్ తీరాన్ని దాటే సమయంలో విస్తృత వర్షపాతం పడే అవకాశం ఉన్నందున తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విధులను నిర్వహించాలని సూచించారు.

# రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలి



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** ఇప్పటివరకు మండలంలో ఎటువంటి పంట నష్టాలు వాటిల్లలేదని, తుఫాన్ ప్రభావం కారణంగా రానున్న రెండు రోజులు మరింత విస్తృతంగా వర్షాలు పడే అవకాశం ఉందని రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ.నిర్మల జ్యోతి, వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ సూచించారు. మంగళవారం వారు తుమ్మకాపల్లి, ఎన్టీఆర్ పురం గ్రామాలలో వరి, పత్తి పంటలను పరిశీలించారు. నీరు నిలబడకుండా గట్లు కొట్టాలని రైతులకు సూచించారు. వర్షం తగ్గుముఖం పట్టిన వెంటనే పత్తి పంటకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 500 గ్రాములు పిచికారీ చేసుకోవాలనీ, 20-25 కేజీ యూరియా చల్లుకుంటే పంటకు ఎటువంటి నష్టం వాటిల్లదన్నారు.

# మోంతా తుఫాన్ దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేసిన ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు మోంత తుఫానుపై ప్రజలను అప్రమత్తం చేసే కార్యక్రమంలో భాగంగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కె.కిరణ్ కుమార్ నాయుడు మంగళవారం మండలంలోని మర్రివలస, తుమ్మికపల్లి, లోగిస, కెంగువ, ముచ్చర్ల తదితర గ్రామాలను సిబ్బందితో కలిసి సందర్శించి ఈ గ్రామాల ప్రజలకు పలు జాగ్రత్తలు, సూచనలు చేశారు. మంగళవారం రాత్రి మోంతా తుఫాన్ తీరం దాటే సమయంలో అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది కాబట్టి, గ్రామాలలో ప్రజలు పాడుబడిన ఇల్లు, విద్యుత్ స్తంభాలు, చెట్లు కింద ఉండకూడదని, గ్రామాల్లో ఏదైనా సమస్య వచ్చిన, కాలువలు, చెరువులు ముంపుకు గురై గండ్లు పడిన తక్షణమే తమ పోలీస్ స్టేషన్కు ఫోన్ చేసి సమాచారం అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాచలంలో 108 అంబులెన్స్‌లు తనిఖీ నిర్వహించిన హైదరాబాద్ క్వాలిటీ డిపార్ట్మెంట్ ఆడిటర్

**- 108 అంబులెన్స్‌లో పరికరాలు ఎప్పుడు అప్రమత్తంగా అప్రమత్తంగా ఉంచుకొని, రోగుల అవసరాలకు ఉపయోగించాలి - ఫోన్ మోగిన 30 సెకండ్లకే 108 అంబులెన్స్ కదలాలి, రోగులతో స్నేహభావంతో వ్యవహరించాలి - హైదరాబాద్ ఆడిటర్ వెంకటేశ్వర్లు సూచనలు**





**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలంలో ఈరోజు 108 అంబులెన్స్ జీవీకే కంపెనీ క్వాలిటీ డిపార్ట్మెంట్ ఆడిటర్ వెంకటేశ్వర్లు భద్రాచలం మరియు పరిసర ప్రాంత అంబులెన్సులు, మరియు వాటిలోని పరికరాల స్థితిగతులను, వాటి పనితనం గురించి అడిగి తెలుసుకున్నారు, ఈ తనిఖీలు భాగంగా ఆడిటర్ వెంకటేశ్వర్లు భద్రాచలం, బూర్గంపహాడ్, అశ్వాపురం, మణుగూరు, జానంపేట, దుమ్మగూడెం, చర్ల 108 వాహనాలు మరియు 102 అమ్మ ఒడి వాహనాల స్థితిగతులను వాటిలో ఉండే పరికరాల పరిస్థితులను, అందులో పని చేసే ఉద్యోగస్తులు విధి విధానాల గురించి పూర్తిగా తనిఖీలు నిర్వహించి, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, 108 అంబులెన్స్ సేవలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ఏదైనా సమస్యలు వస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆడిటర్‌తో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈఎంఈ మనోహరాచారి మరియు 108, 102 అంబులెన్సుల సిబ్బంది పాల్గొన్నారు.

# 24 గంటలూ క్షేత్రస్థాయిలోనే సిబ్బంది ఉండాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

**- రేషన్ పంపిణీ శత శాతం పూర్తి కావాలని ఆదేశం - రాత్రంతా కంట్రోల్ రూంలోనే ఉండి - పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్**



**విజయనగరం, (రాజధాని వార్తలు):** రేషన్ పంపిణీ బుధవారం లోగా శతశాతం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. మోంథా తుఫాను తీరం దాటనున్న కారణంగా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌లోనే ఆయన మంగళవారం రాత్రంతా ఉండి పరిస్థితిని సమీక్షించారు. ఇక్కడినుంచి నిరంతరం మండల స్థాయి అధికారులతో మాట్లాడుతూ, క్షేత్ర స్థాయి పరిస్థితిని తెలుసుకుంటూ పలు ఆదేశాలను జారీ చేశారు. కాల్‌సెంటర్లు, సచివాలయాలు, ఇతర ముఖ్యమైన శాఖల సిబ్బంది 24 గంటలూ క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. తీరం దాటిన తర్వాత భారీ వర్షాలతోపాటు తీవ్రమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. రహదారులు పాడైనా, చెట్లు కూలినా వెంటనే తొలగించి క్లియర్ చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినా, విద్యుత్ స్తంభాలు నేలకూలితే వాటిని మార్చేందుకు అవసరమైన పరికరాలు, స్తంభాలను సిద్దంగా ఉంచాలని సూచించారు. అదేవిధంగా ఎక్కడైనా చెరువులకు గండి పడితే పూడ్చేందుకు ఇసుక బస్తాలు, ఇతర సామగ్రిని సిద్దంగా ఉంచాలని సూచించారు.

**- రేషన్ పంపిణీ పూర్తి కావాలి**

మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో మండల ప్రత్యేకాధికారులు, తాహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఇతర మండల స్థాయి అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. నవంబరు నెల రేషన్ సరుకుల పంపిణీని ముందుగానే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని, ఇప్పటికే జిల్లాలో పంపిణీ మొదలయ్యిందని చెప్పారు. బుధవారం నాటికి అన్ని గ్రామాల్లో శతశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తుఫాను సన్నద్ధత, త్రాగునీరు, విద్యుత్ సరఫరా పునరుద్దరణ, రహదారుల పునరుద్దరణ, చెరువులకు గండ్లు పూడ్చివేత తదితర 6 కీలక అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు. ఎటువంటి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నప్పటికీ, ఒకవేళ ఎక్కడైనా రహదారులు దెబ్బతిన్నా, చెట్లు పడిపోయినా, విద్యుత్ సరఫరా ఆగిపోయినా తక్షణమే స్పందించి, పునరుద్దరించేదుకు అవసరమైన సిబ్బంది అంతా క్షేత్రస్థాయిలో సిద్దంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

# తుఫాను సన్నద్ధతను పర్యవేక్షించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్




**విజయనగరం, (రాజధాని వార్తలు):** మెంథా తుఫానును ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లను రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఆయన మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు. ఏర్పాట్లపై సమీక్షించారు. సన్నద్ధతను జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి మంత్రికి వివరించారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి శ్రీనివాస్ ఆదేశించారు.

# భీమిలి ఎస్ఐగా భరత్ కుమార్ రాజు బాధ్యతలు స్వీకరణ



**భీమిలి, (రాజధాని వార్తలు):** పోలీస్ స్టేషన్ లా అండ్ ఆర్డర్ నూతన ఎస్ఐగా యం.భరత్ కుమార్ రాజు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన ఎంవిపి, ఫోర్త్ టౌన్, పెందుర్తి, పద్మనాభం, విశాఖ సిటీ టాస్క్ ఫోర్స్ విభాగాలలో ఎస్ఐగా విధులు నిర్వర్తించారు. టాస్క్ ఫోర్స్ నుండి భీమిలి ఎస్ఐగా బదిలీపై వచ్చారు. సీఐ. బి.తిరుమలరావుకు బదిలీకి సంబంధించిన పత్రాలను సమర్పించి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ రాజు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు, సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అక్రమ రవాణాలపై సమాచారం ఇవ్వాలని స్థానికులను కోరారు. సమాజ హితవుకై ప్రజల భాగస్వామ్యం కావాలన్నారు. ప్రధానంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు.

# పురిటిపెంటలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

**- పరిశీలించిన ఎం.పీ.డీ.వో బి.కళ్యాణి**

**- కార్యక్రమంలో పాల్గొన్న ఈ.వో జనార్దన్ రావు**

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** తుఫాన్ ప్రభావం కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పురిటిపెంట పంచాయతీలో అపరిశుద్ధ్యంగా ఉన్న ప్రాంతాలను ఎం.పీ.డీ.వో బి.కళ్యాణి మంగళవారం పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను అప్పటికప్పుడే శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకున్నారు. అలాగే తుఫాన్ పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో, బజార్ వీధిలోని ఏఎస్ఎన్ఎం ప్రాథమిక పాఠశాలలో పునరావస శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ప్రజలకు ఎటువంటి తక్షణ సహాయం కావలసిన తమ కంట్రోల్ రూమ్కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ.వో జనార్ధన్ రావు కూడా పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ప్రజలు వస్తున్నారు జాగ్రత్త

గత బుధవారం తెల్లవారు జామున ఢిల్లీలోని రోహిణీ ప్రాంతంలో ఢిల్లీ పోలీసులు జరిపిన ఒక ఎన్‌కౌంటర్‌లో బిహార్‌కు చెందిన నలుగురు కరడు గట్టిన క్రిమినల్స్ మరణించారని వార్తలు వచ్చాయి. సిగ్మా ముఠా పేరిట అనేక హత్యలు, దోపిడీకి పాల్పడిన ఈ నలుగురు బిహార్ ఎన్నికలకు ముందు బీభత్సం సృష్టించనున్నారన్న సమాచారం రావడంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమై ఈ ఎన్‌కౌంటర్‌ను నిర్వహించారు. ఈ నేరగాళ్లు ఎవరి తరఫున హింసాకాండకు పాల్పడాలని అనుకున్నారు.. ఎవరి సుపారీ తీసుకున్నారు అన్న వివరాలు మాత్రం లభ్యం లేదు. అయితే బిహార్‌లో నవంబర్ మొదటి వారంలో జరిగే ఎన్నికల్లో జరగబోయే హింసాకాండ గురించి ఆందోళనలు మాత్రం కొనసాగుతున్నాయి. నేపాల్‌లో సంభవించిన పరిణామాలు భారత్-నేపాల్ సరిహద్దు సమీప ఏడు బిహారీ జిల్లాల్లోని 21 సీట్లపై ప్రభావం చూపవచ్చని భావిస్తున్నారు. కేవలం రెండు దశల్లో జరగాల్సిన ఎన్నికలకుగాను ఇప్పటికే సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, ఐటీబీపీ తదితర బలగాలకు చెందిన లక్ష మందిని బిహార్‌లో మోహరించారు. దేశంలో ఇంకెక్కడైనా ఎన్నికలు జరగడం ఒక ఎత్తు, బిహార్‌లో ఎన్నికలు జరగడం ఒక ఎత్తు అని అభివర్ణించిన ఎన్నికల కమిషన్ 4.5 లక్షల మంది పోలింగ్ సిబ్బంది, 2.5 లక్షల మంది పోలీసు అధికారులతో పాటు 470 మంది కేంద్ర పరిశీలకులను నియమించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఇతర రాష్ట్రాలకు చెందిన ఐఏఎస్ అధికారులను నియమించామని వారే తమ కళ్లు చెవులుగా వ్యవహరిస్తారని కమిషన్ ప్రకటించింది. ఈ పరిణామాలను బట్టి చూస్తే కేంద్రంలో అధికారం నెరపుతున్న నరేంద్రమోదీ ప్రభుత్వం బిహార్ ఎన్నికలకు ఎంత ప్రాధాన్యమిస్తున్నదో విశదమవుతోంది. రాష్ట్ర క్రైమ్ రికార్డ్ బ్యూరో ప్రకారమే ప్రతి నెలా సగటున 229 హత్యలు జరిగే బిహార్‌లో 20 సంవత్సరాలుగా నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ఉన్నా పరిస్థితిలో పెద్దగా మార్పు లేదు. హత్యలు, దోపిడీలు, కిడ్నాప్‌లు జరగని రోజు లేదు. బిహార్‌లో 60 శాతం జనాభా 30 ఏళ్ల వయసులో ఉన్నారని, వారికే ఉద్యోగమూ లేనప్పుడు శాంతిభద్రతల సమస్య రాకుండా ఎలా ఉంటుంది.. అని ఆ రాష్ట్ర అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్ ఒకరు వ్యాఖ్యానించారు. బిహార్‌లో ప్రస్తుత నేర న్యాయ విచారణ వ్యవస్థ నేరాలను అరికట్టగల స్థితిలో లేదని పోలీసు ఉన్నతాధికారులే ఒప్పుకుంటున్నారు. బిహార్‌లో ఉపాధి దొరకని లక్షలాది యువజనులు ఇతర రాష్ట్రాలకు వలసవెళుతున్నారు. ఒక అంచనా ప్రకారం 74.5 లక్షలమంది బిహారీలు తమ రాష్ట్రానికి వెలుపల పనిచేస్తున్నారు. బిహార్‌లో ఉపాధి కల్పన ఎంత ఘోరంగా ఉన్నదో అంచనా వేసేందుకు ఛట్ పూజకు హాజరయ్యేందుకు ఆ రాష్ట్రానికి లక్షల సంఖ్యలో ప్రజలు తిరిగి వచ్చిన తీరే నిదర్శనం. ప్రతి రాష్ట్రం నుంచీ బిహారీలు తిరిగి వచ్చేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ 12వేల ప్రత్యేక రైళ్ళు నడిపినా ప్రతి రైలూ కిక్కిరిసిపోయింది. నిలబడేందుకు కనీసం చోటు కూడా లేకపోవడంతో అశేష జనం ప్రాణాలకు తెగించి రైళ్లపై కూర్చుని ప్రయాణించారు. 'నేను గత నాలుగు రోజులుగా కేవలం రెండు సార్లే భోజనం చేశాను. సామాను పోతుందన్న భయంతో నిద్ర కూడా పోలేదు. టాయిలెట్‌లో కూడా జనం నిండిపోవడంతో 30 గంటల పాటు మూత్రం చేయలేక పోయాను.. ప్రతి ఏడాదీ ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్నాను' అని బిహారీ కార్మికుడు ఒకరు చెప్పారు. ఇవన్నీ చూస్తుంటే బిహార్ అసలు ఈ దేశంలోనే ఉన్నదా.. అని సందేహం వస్తుంది. 4 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగామని, జపాన్‌ను సైతం అధిగమించామని సంతోషిస్తున్నవారు బిహార్‌లో పరిస్థితి చూస్తే విషాదంలో కూరుకుపోక తప్పదు. దాదాపు 20 సంవత్సరాల క్రితం లాలూప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో ఆటవిక రాజ్యం ఉన్నదని బీజేపీ తీవ్ర ప్రచారం చేసింది. 2005 సంవత్సరం నుంచీ బిహార్‌లో జనతాదళ్ (యు) అధికారంలో ఉన్నది. అందులో 15 సంవత్సరాలు బీజేపీ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నది. ఇంత సుస్థిరత ఉన్న బిహార్ దేశంలో అత్యంత నిరుపేద రాష్ట్రంగా ఎందుకు మిగిలిపోయింది? ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి నివేదిక ప్రకారం సామాజిక అభివృద్ధి, ప్రజారోగ్య వ్యవస్థ పనితీరు, పాఠశాల విద్యానాణ్యత, సుపరిపాలనా సూచికల్లోను బిహార్ అధమ స్థానంలో ఉన్నది. మూడు సంవత్సరాల క్రితం రైల్వేలో 35వేల ఉద్యోగాల కోసం కోటిమందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగలేదన్న ఆగ్రహంతో విద్యార్థులు బిహార్‌లో అనేక ప్రాంతాల్లో రైళ్లను ఆపి బోగీలకు నిప్పంటించారు. అనేక చోట్ల కాల్పులు జరపాల్సి వచ్చింది. ఎన్నికలకు ముందు ప్రతి పార్టీ పెద్ద ఎత్తున ఉద్యోగాలను కల్పిస్తామని హామీ ఇస్తుంది. అయితే ఆ హామీలు రాజకీయ నినాదాలుగా మాత్రమే మిగిలిపోతాయి. బిహార్‌లోనే అత్యధిక శాతం మంది పేదరికం, నిరుద్యోగంలోనూ కునారిల్లుతున్నారని ప్రపంచ బ్యాంకు నివేదిక వెల్లడించింది. బిహార్ స్థూల దేశీయోత్పత్తి, తలసరి ఆదాయం దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే తక్కువ. నీతీ ఆయోగ్ నివేదిక ప్రకారమే దేశంలో అత్యంత ఘోరమైన ఆర్థిక పరిస్థితి ఉన్న రాష్ట్రం బిహార్. రెండేళ్ల క్రితం జరిగిన కుల సర్వే ప్రకారమే దాదాపు 94 లక్షల మంది రోజుకు రూ.200 కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్నారు. అక్కడ 12వ తరగతి పూర్తి చేసినవారు కేవలం 10 శాతం మంది మాత్రమే!

# ప్రాణ,ఆస్తి నష్టం సంభవించకుండా చర్యలు చేపట్టండి

**- పునరావాస కేంద్రాలను సాగర తీరని పరిశీలించిన మంత్రి అచ్చం నాయుడు - పూరి గుడిసెలు, తాటాకు ఇళ్లలో ఎవరున్నా పునరావాస కేంద్రాలకు తరలించండి - పునరావాస కేంద్రాలలో ఏ విధమైన అసౌకర్యం లేకుండా ఏర్పాటు చేయండి**

**అమలాపురం, (రాజధాని వార్తలు):** తుఫాన్లు వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సహజ సిద్ధంగా సంభవిస్తాయని వాటి వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలకు తావు లేకుండా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి విపత్తును ఎదుర్కోవాలని జిల్లా ఇన్చార్జ్, వ్యవసాయ సహకారం, మార్కెటింగ్ శాఖ, డైరీ డెవలప్మెంట్, మత్స్యశాఖ మంత్రి కె అచ్చెన్న నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఆయన వివిధ శాఖల అధికారులతో మొంథా తుఫాన్ తీవ్రత, సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల నిర్వహణ రోడ్ల రాకపోకలు విద్యుత్ సరఫరా అంశాలపై ప్రత్యేక అధికారి విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం ఆస్తి ప్రాణ నష్టాలకు ఆస్కారం లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలను సహాయక చర్యలను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారన్నారు. జిల్లాలో ఇప్పటికే తాడిచెట్టు పడి ఒక మహిళ మరణించడం దురదృష్టకరమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రకృతి విపత్తుల పట్ల వెంటనే స్పందించే క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షిస్తూ నష్టాలు తీవ్రతను తగ్గించడంలో ముఖ్య మంత్రి వర్యులు ఎంతో అనుభవం హుదూద్ వంటి పలు తుఫానుల ద్వారా గడించారన్నారు. అదే స్ఫూర్తితో తుఫాన్ తీవ్రత వల్ల జరిగే నష్టా



లను పూర్తిగా నివారించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. పూరి గుడిసెలు, పక్కా గృహాలు సముద్ర తీరానికి ఒక కిలోమీటర్ పరిధిలో నివాసముంటున్న వారందరినీ పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. చాలా మంది ఇల్లు విడిచి బయటకు రావడానికి ఇష్టపడరని అయినప్పటికీ వారి యోగక్షేమాలను కోరుతూ బలవంతంగానైనా తరలించాలన్నారు. జిల్లా ప్రజానీకానికి టైంటు టైం తుఫాన్ హెచ్చరికల సమా చారాన్ని అందిస్తూ అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఈదురు గాలుల తీవ్రత క్రమంగా పెరుగుతోందని ప్రజలు అప్రమత్తం కావాలన్నారు. అందరినీ పునరావాస కేంద్రాలకు తీసు కువచ్చి రేపు సాయంత్రం వరకు పునరావాస కేంద్రాలలో ఆశ్రయం కల్పించి రాత్రి భోజనం అనంతరం తిరిగి ప్రభుత్వం ప్రకటించిన రూ.3 వేల ఆర్థిక సహాయాన్ని, మత్స్యకార నిర్వాసితులకు ఉచితంగా 25 కేజీల బియ్యాన్ని అందించి ఇంటికి బాధితులను పంపించాలన్నారు. ప్రత్యేక అధికారులు జిల్లా కలెక్టర్ సూచనలతో జనరేటర్లు అవసరమైన చోట ఏర్పాటు చేసుకొని వాటికి అవసరమైన డీజిల్‌ను సరఫరా చేస్తామన్నారు. ఎవరికి ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో నిరాశ్రయులైన వారందరికీ ఆర్థిక సహాయం అందించాలన్నారు. తుఫాన్ అనంతరం రోడ్లపై పడిపోయిన చెట్లు తొలగిస్తూ రాకపోకలు, అదేవిధంగా నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు నెలకొల్పి విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించాలన్నారు. తుఫాన్ ప్రభావం కారణంగా వివిధ జిల్లాల నుండి కోనసీమ జిల్లాలో 600 మంది సిబ్బందిని, స్తంభాలను, విద్యుత్ వైర్లను సిద్ధం చేశామని మంత్రి అన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని తుఫాన్ కారణంగా వరి పంట నష్టం జరిగితే రైతులందరికీ నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. కొబ్బరి, కోకో, అరటి పంటలకు నష్టం జరిగితే నష్టం అంచనా వేసి ప్రతి రైతుకు న్యాయం చేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్లమెంట్ సభ్యులు జి హరీష్ మాధుర్, స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, డిఆర్ఓ కే మాధవి ఆర్ అండ్ బి ఆర్ డబ్ల్యు ఎస్, అగ్నిమాపక విపత్తుల స్పందన, పంచాయతీ రాజ్ విభాగాల అధికారులు ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ మరియు ఎడ్యూ ఐకాన్ అవార్డు అందుకున్న కైతపల్లి




**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖలో హోటల్ ఫెయిర్ ఫీల్డ్ మారియట్‌లో మల్ల బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్మెంట్ వారు ఏర్పాటు చేసిన ఎడ్యు ఐకాన్ అవార్డ్స్ 2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఎంపీ భరత్ విద్యారంగంతో పాటు భారత దేశంలో అత్యుత్తమ సేవలను అందిస్తున్న 120 మంది విద్యావేత్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమాజానికి ఉపయోగపడే రక్తదాన శిబిరాలను నిర్వహించడం, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించి ఉచిత కళ్లజోళ్లు అందించడం, నిరుపేద వృద్ధులకు గత 15 సంవత్సరములుగా వారి ఇంటి వద్దకే ఆహారాన్ని పంపించడం, ప్రజలలో అవయవదానం గూర్చి అవగాహన కల్పించి నమోదు చేయించడం, నిరుపేదలకు ఉచిత విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న సన్ స్కూల్ సెక్రటరీ కం కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాస్ ని, ఎంపీ భరత్, ఏ.కృష్ణారెడ్డి, ఫార్మర్ అపుస్మా స్టేట్ ప్రెసిడెంట్ అండ్ చీఫ్ మెంటర్ మరియు ఎం.వి.రావు, జోన్-1 రీజినల్ ప్రెసిడెంట్ సన్మానించి వారిచేతుల మీదుగా అపుస్మా ఎడ్యుకేషనల్ ఎక్సెన్స్ అవార్డును మరియు ఎడ్యు ఐకాన్ అవార్డ్ 2025 ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులందరూ శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు మానుకోవాలి : పత్తి దత్తుడు



**అంబాజీపేట, (రాజధాని వార్తలు):** మొంథా తుపాను పట్ల కొందరు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలను మానుకోవాలని అంబాజీపేటకు చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు, రైతు నాయకులు పత్తి దత్తుడు కోరారు. 1996 తుఫాన్ ప్రభా వంతో పోల్చుకుంటే ఇప్పుడు వస్తున్న తుఫాన్ తక్కువ అని గణాం కాలు చెబుతున్నాయన్నారు. అధికార యంత్రాంగం అంత తుఫాన్ సహాయక చర్యలు చేపట్టడంపై దృష్టి పెట్టిందని, తుఫాన్ వలన వరి, కొబ్బరి పంటలు పండించే రైతులు నష్టపోతున్నారని ఆయన తెలియజేశారు. కూటమి ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకుంటుందని దత్తుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఏ సమయం ఎలాగైనా ఉండొచ్చు... యువత సిద్ధంగా ఉండండి

**అయినవిల్లి, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలో ఏ సమయం ఎలాగైనా ఉండొచ్చు యువత సిద్ధంగా ఉండండి. మొంథా తుఫాను పరిస్థితి ఎలాగైనా ఉండొచ్చు అని తుఫాన్ పునరావాస కేంద్రాలను పరిశీలించి ప్రజలకు ధైర్యం చెప్పిన మన పి.గన్నవరం నియోజకవర్గ వైస్సార్సీపీ కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు నియోజకవర్గంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి అని ముఖ్యంగా తీర ప్రాంతంలో ఉన్న యువతలి ఈరోజు, రేపు మీ ప్రాంతంలో ఉన్న, మీ ఇంటి పక్కన లేదా చుట్టుపక్కల ఉన్న తాటకిల్లు, పాడైపోయిన ఇల్లు అందులో నివసిస్తున్న ప్రజలకు మీరు అండగా ఉండి వారికి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు . మిమ్మల్ని సహాయం కోరలేకపోవచ్చు కానీ మీరే ఎదురెళ్లి వారికి అండగా నిలబడే సమయం ఇది. కాబట్టి గుండె ధైర్యం, కండ బలం ఉన్న యువకులు ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో మీరు మన



ప్రాంతానికి అండగా ఉండాలని తెలియజేశారు. తుఫాను తీరం దాటేవరకు ఏ క్షణం ఎలా ఉంటుందో ఎవరు చెప్పలేం కాబట్టి అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. ఈయన వెంట వైఎస్ ఆర్సిపి సీనియర్ నాయకులు రాష్ట్ర యువజన విభాగ జాయింట్ సెక్రెటరీ గుత్తుల నాగబాబు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు పులిదిండి ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షులు కదలి వెంకటరమణ, చామకూర గణపతి, చప్పిడి శ్రీను పాల్గొన్నారు.


# నేల కొరిగిన చెట్లు.. విద్యుత్ స్తంభాలు

**- విద్యుత్ నిలిపి వేయడంతో అంధకారంలో గ్రామాలు**
**- తుఫాను ప్రభావంతో పెనుగాలులు ఉధృతమైతే విద్యుత్ పునరుద్ధరణకు మరింత ఆలస్యం**



**అల్లవరం, (రాజధాని వార్తలు):** మొంథా తుఫాన్ కారణంగా వీస్తున్న ఈదురు గాలులకు అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతటా పలు వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అంబే ద్కర్ కోనసీమ జిల్లాలో అనేక గ్రామాలలో భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. రహదారులపై నేలకొరిగిన వృక్షాలను అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు కట్టర్లు, జెసిబిల సహాయంతో తొలగించే పనులు చేపట్టారు. పడిపోయిన విద్యుత్ స్తంభాలను ప్రక్కకు తొలగి స్తున్నారు. తుఫాన్ ప్రభావంతో వీస్తున్న బలమైన పెను గాలులతో జిల్లాలోని అన్ని గ్రామాలలో వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. నేలకొరిగిన వృక్షాలను తొలగించినప్పటికీ పడిపోయిన విద్యుత్ స్తంభాలు, తెగిన విద్యుత్ వైర్లను ఎప్పటిలోగా ఏర్పాటు చేసి విద్యుత్తును పునరుద్ధరిస్తారోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ కారణంగా విద్యుత్ నిలిపివేయడంతో జిల్లా మొత్తం అంధకారంలో ఉంది. తుఫాన్ తీరం దాటే సమయంలో పెనుగాలులు మరింత ఉధృతమై మరిన్ని వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే విద్యుత్ పునరుద్ధరణ మరింత ఆలస్యం అవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల చెట్ల కార్లు, మోటార్ సైకిళ్ళు, ఇతర వాహనాలపై పడడంతో వాహనాలు దెబ్బతిన్నాయి.

# కూలిన విద్యుత్ స్తంభాలు






**సామర్లకోట, (రాజధాని వార్తలు):** తుఫాన్ ప్రభావంతో వీచిన భారీ ఈదురుగాలులతో సామర్లకోటలో పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు నేల కోరిగాయి. మంగళవారం ఉదయం 8 గంటల నుండి రాత్రి 8:30 గంటల వరకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కాలేదు. సుమారు పదికి పైగా విద్యుత్ పోల్స్ పడిపోగా, వాటిని పునరుద్ధరించే పనిని విద్యుత్ శాఖ సిబ్బంది చేపట్టారు. అయితే సకాలంలో పనులు పూర్తికాకపోవడంతో రాత్రి అయినప్పటికీ పట్టణమంతా అంధకారంలోనే ఉండిపోయింది. స్థానిక జి.రాగంపేట రోడ్డు, బలుసుల పేట, వీరరాఘపురం, నీలమ్మ చెరువు గట్టు తదితర ప్రాంతాల్లో 10 కి పైగా విద్యుత్ పోల్స్ పడిపోయాయి.

స్థానిక తోట గోపాలకృష్ణ మున్సిపల్ హై స్కూల్ వద్ద మంగళవారం రాత్రి 6 గంటలకు హైటెన్షన్ విద్యుత్ తెగిపడింది. దీంతో ఇన్వర్టర్ చార్జింగ్‌లు అయిపోవడంతో పట్టణ ప్రజలు చీకట్లో కాలం వెళ్ళబుచ్చారు. మరోవైపు మోటార్లు పనిచేయక నీటికి ఇబ్బందులు పడ్డారు.

# బ్లాక్ బస్టర్ 'లిటిల్ హార్ట్స్' టీమ్.. ఇప్పుడు నిజమైన ప్రేమకథతో..




రీసెంట్‌గా వచ్చిన లిటిల్ హార్ట్స్ మూవీ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. చిన్న సినిమాగా విడుదల అయిన ఆ చిత్రం.. బ్లాక్ బస్టర్ విజయం సాధించింది. యూత్ ఫుల్ ఎంటర్టైనర్‌గా యంగ్ హీరో మౌళి తనూజ్, శివానీ నాగారం జంటగా నటించిన ఆ సినిమా.. బాక్సాఫీస్ వద్ద అనేక రెట్లు లాభాలు అందుకుని అదరగొట్టింది. సాయి మార్తాండ్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను ఈటీవీ విన్‌లో ఆదిత్య హాసన్ నిర్మించారు. తొలుత మూవీని ఓటీటీ ఈటీవీ విన్‌లో ఎక్స్ క్లూజివ్ గా రిలీజ్ చేయాలని భావించారు. కానీ కంటెంట్ పై నమ్మకంతో థియేటర్స్‌లో రిలీజ్ చేసేందుకు సిద్ధమవ్వగా.. బన్నీ వాస్, వంశీ నందిపాటి లిటిల్ హార్ట్ రైట్స్ ను కొనుగోలు చేసి విడుదల చేశారు. బాక్సాఫీస్ వద్ద ఎవరూ ఊహించిన విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు అదే స్ట్రాటజీని మరో సినిమా రాజు వెడ్స్ రాంబాయికి ఫాలో అవుతున్నారు. విరాట పర్వంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న డైరెక్టర్ వేణు ఊడుగుల.. ఆ సినిమాను నిర్మిస్తున్నారు. రాహుల్ మోపిదేవి, ఈటీవీ విన్‌లతో కలిసి సినిమాను గ్రాండ్‌గా రూపొందిస్తున్నారు. సాయిలు కంపాటిని దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. నవంబర్ 21వ తేదీన రిలీజ్ కానుంది. ఆ విషయాన్ని తాజాగా మేకర్స్ అనౌన్స్ చేశారు. అన్ని అడ్డంకులను ధిక్కరించే గొప్ప ప్రేమకథను సెలబ్రేట్ చేసుకోండంటూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో పోస్టర్‌తోపాటు గ్లింప్స్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. అయితే ఈటీవీ విన్, రాహుల్ మోపిదేవి, వేణు ఊడుగుల నిర్మిస్తున్న మూవీకి ఇప్పుడు వంశీ నందిపాటి, బన్నీ వాసు కూడా సపోర్ట్‌గా నిలుస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో మరోసారి లిటిల్ హార్ట్స్ టీమ్ రిపీట్ అవుతోంది. ఇప్పుడు కూడా చిన్న సినిమాగా థియేటర్స్‌లోకి వస్తున్న రాజు వెడ్స్ రాంబాయి ఎంతటి హిట్‌గా నిలుస్తుందనేది ఆసక్తికరం. ఇక సినిమా విషయానికొస్తే.. అఖిల్, తేజస్వి రావ్ హీరో హీరోయిన్లుగా యాక్ట్ చేస్తున్నారు. ప్యూర్ లవ్ స్టోరీ రూపొందుతున్న ఆ సినిమాకు సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్నారు. మిట్టపల్లి సురేందర్ సాహిత్య రచయితగా వర్క్ చేస్తున్నారు. సినిమాటోగ్రాఫర్‌గా వాజిద్ బేగ్ వ్యవహరిస్తుండగా.. ఎడిటింగ్ బాధ్యతలు నరేష్ అడుప నిర్వర్తిస్తున్నారు. మరి వచ్చే నెలలో రానున్న ఆ మూవీ ఎలా ఉంటుందో చూడాలి.

# గ్లోబల్‌గా ఇది పవర్ స్టార్ స్టామినా..!



పవన్ కళ్యాణ్ హీరోగా సాహో సుజీత్ దర్శకత్వంలో వచ్చిన ఓజీ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. రెగ్యులర్ సినీ ప్రేక్షకులు పెదవి విరిచినా, పవన్ కళ్యాణ్ వీరాభిమానులు మాత్రం ఓజీ సినిమాను నెత్తిన ఎత్తుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో రెండు వారాల పాటు ఓజీ ఫీవర్ ఓ రేంజ్‌లో ఊపేసిన విషయం తెల్సిందే. ఓజీ సినిమాను కేవలం ఫ్యాన్స్ కోసమే అన్నట్లుగా దర్శకుడు సుజీత్ రూపొందించిన తీరు, దానికి తమన్ అందించిన సంగీతం మరో లెవల్ అన్నట్లుగా చెప్పుకోవచ్చు. తమన్ ప్రతి సీన్‌కు ఇచ్చిన ఎలివేషన్ చూసి చాలా మంది షాక్ అయ్యారు. పవన్ ఫ్యాన్స్‌ను ఇప్పటి వరకు ఈ స్థాయిలో ఊపేసింది ఎవరూ లేరు అంటూ తమన్, సుజీత్ గురించి సోషల్ మీడియాలో ప్రముఖంగా చెప్పుకుంటున్నారు. ఇప్పుడు ఓజీ ఓటీటీలో సందడి చేస్తోంది. ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో ఓజీ సినిమా స్ట్రీమింగ్ ఇప్పటికే మొదలైంది. థియేట్రికల్ రిలీజ్ అయిన నాలుగు వారాల తర్వాత ఈ సినిమాను ఓటీటీలో నెట్‌ఫ్లిక్స్ స్ట్రీమింగ్ మొదలు పెట్టింది. థియేట్రికల్ రిలీజ్ సమయంలో చూసిన ప్రేక్షకులు, చూడని ప్రేక్షకులు అంతా కూడా నెట్‌ఫ్లిక్స్‌లో ఓజీని తెగ స్ట్రీమింగ్ చేయడం ఖాయం అని మొదటి నుంచే అంతా అనుకున్నారు. అనుకున్నట్లుగానే ఓటీటీలో ఓజీ సినిమాకు అద్భుతమైన స్పందన దక్కింది. నెట్‌ఫ్లిక్స్ ఇచ్చిన స్టాట్స్ ప్రకారం 23 అక్టోబర్ నుంచి 26 అక్టోబర్ వరకు ఏకంగా 3.2 మిలియన్‌ల వ్యూస్ ఓజీ సినిమా సొంతం చేసుకుంది. కేవలం నాలుగు రోజుల్లో ఈ స్థాయి వ్యూస్ రాబట్టడం ద్వారా పలు సినిమాల ఆల్ టైమ్ వ్యూస్‌ను ఈ సినిమా క్రాస్ చేసిందని ఓటీటీ విశ్లేషకులు, సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఇండియాలో హిందీ భాష చిత్రాలతో పాటు ఇతర భాషల చిత్రాలను వెనక్కి నెట్టి ఓజీ సినిమా నెం.1 స్థానంలో నిలిచింది. ఓజీ సినిమాను ఓటీటీలో అత్యధికులు చూస్తున్నారు అనేందుకు మరో నిదర్శనం 11 దేశాల్లో ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్ టాప్ మూవీస్ జాబితాలో చోటు సొంతం చేసుకోవడం. ఇండియా కాకుండా ఇతర దేశాల్లో ఒక తెలుగు సినిమాను చూడటం విశేషం. అలాంటిది ఏకంగా 11 దేశాల్లో తెలుగు సినిమా టాప్ 10 లో నిలిచింది అంటే ఓజీ సత్తా ఏంటో, పవన్ కళ్యాణ్ స్టామినా ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇక గ్లోబల్‌గా నాన్ ఇంగ్లీష్ మూవీస్ లిస్ట్‌లో టాప్ 5 లోనూ ఓజీ ఉండటం విశేషం. ఇంతగా ఓజీని నెట్‌ఫ్లిక్స్‌లో ప్రేక్షకులు ఆధరిస్తున్నారు. ఓజీ సినిమా థియేట్రికల్ రిలీజ్ సమయంలో దక్కించుకున్న విజయం కంటే ఓటీటీలో దక్కించుకున్న విజయం పెద్దది అంటూ ఈ నెంబర్స్‌ను చూపిస్తూ పవన్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో చర్చించుకుంటున్నారు. హరిహర వీరమల్లు సినిమా నిరుత్సాహపరిచిన నేపథ్యంలో కాస్త అనుమానాలు, అంచనాల మధ్య విడుదలైన ఓజీ సినిమా పూర్తి స్థాయిలో ఫ్యాన్ మూవీగా నిలిచింది. దాదాపు నాలుగేళ్లు మేకింగ్‌లోనే ఉన్న ఈ సినిమా పవన్ కళ్యాణ్ ఉప ముఖ్య మంత్రి అయిన తర్వాత విడుదల కావడంతో సహజంగానే అంచనాలు పెరిగాయి.

ఈ సినిమాలో ప్రకాష్ రాజ్, ఇమ్రాన్ హాష్మీ ఇలా ఎంతో మంది ప్రముఖ నటీ నటులు నటించారు. ప్రియాంక అరుల్ మోహన్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించింది. ఆమె పాత్ర చిన్నదే అయినా లుక్ పరంగా, నటన పరంగా ఆమె ఆకట్టుకుంది. గ్యాంగ్ స్టర్ సినిమాలు అంటే ఇష్టపడే పవన్ కళ్యాణ్ తనకు నచ్చిన పాత్రకు ఏ స్థాయిలో ప్రాణం పెడుతాడో మరోసారి నిరూపితం అయ్యింది. అందుకే ఓజీ సినిమా ఈ రేంజ్‌లో నెంబర్స్‌ను నమోదు చేస్తుందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# హైప్‌తోపాటు రిస్క్ కూడా.. ఓపెన్ ఛాలెంజెస్ ఎందుకో?



సినిమా అనేది బెస్ట్ ఎంటర్టైన్మెంట్ అందించే ఒక సాధనం అయినప్పటికీ.. ఇప్పుడు థియేటర్స్‌కు ఆడియన్స్‌ను రప్పించడం అంత సులభం కావడం లేదు. సినీ ప్రియులు మైండ్ సెట్ ఒకప్పుడు వేరు.. ఇప్పుడు వేరు.. కంటెంట్ ఉంటేనే రేంజ్‌తో సంబంధం లేకుండా సినిమాలకు బ్రహ్మరథం పడుతున్నారు. పెద్ద ఎత్తున ఆదరిస్తున్నారు. దీంతో ఆడియన్స్‌లో ఆసక్తి రేపడానికి.. వారి దృష్టిని తమ వైపు తిప్పుకోవడానికి సినిమాల మేకర్స్ నానా విధాలుగా ట్రై చేస్తున్నారు. అందులో ముఖ్యమైనది ప్రమోషన్స్. వాటి ద్వారా సినిమాలపై మూవీ లవర్స్‌లో బజ్ క్రియేట్ చేయడానికి ఎంతో ట్రై చేస్తున్నారు. అందుకు గాను పలు ఈవెంట్స్ నిర్వహించి స్పీచులు ఇస్తూ సందడి చేస్తున్నారు. ఆ సమయంలో కొంతకాలంగా ఓపెన్ చాలెంజ్ ట్రెండ్ కనిపిస్తోంది. ముఖ్యంగా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్స్‌లో ప్రేక్షకులకు ఓపెన్ చాలెంజ్‌లను విసురుతున్నారు నటులు. ఇది ఇప్పుడు ఓ ఫ్యాషన్‌గా మారిందని చెప్పాలి. నిన్న రాత్రి హైదరాబాద్‌లో జరిగిన మాస్ జాతర మూవీ ఈవెంట్ వేదికపై సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ అలాంటి ప్రకటనే చేశారు. మాస్ జాతర సినిమాలో రవితేజ తాతయ్యగా నటించిన రాజేంద్రప్రసాద్.. మూవీలో ఏముందో తాను ఇప్పుడే చెప్పనని అన్నారు. ఎందుకంటే సినిమా థియేటర్‌లోనే చూడాలని చెప్పారు. మూవీ చూసి అంతా షాక్ అవకపోతే ఇండస్ట్రీ నుంచి వెళ్లిపోతానని పేర్కొన్నారు. దీంతో ఒక్కసారిగా ఆయన ప్రకటనతో అంతా షాక్ అవుతున్నారు. అంతకుముందు కూడా రాజేంద్రప్రసాద్ చేసిన ఓపెన్ స్టేట్మెంట్‌లాంటివి ఈ మధ్య పలువురు నటులు ఇచ్చారు. తాను నిర్మించిన కోర్టు మూవీ ఈవెంట్‌లో నేచురల్ స్టార్ నాని.. ఆ సినిమా నచ్చకపోతే తన నెక్స్ట్ మూవీ చూడొద్దని అన్నారు. అయితే కోర్టు మూవీ హిట్ అవ్వడంతో ఆయన స్టేట్మెంట్ సేఫ్ అయిపోయింది. రీసెంట్‌గా నటుడు ప్రియదర్శి కూడా మిత్రమండలి మూవీ టైమ్‌లో నాని చేసిన ఛాలెంజ్‌నే చేశారు. కానీ సినిమా అనుకున్న స్థాయిలో ఆడియన్స్ నుంచి రెస్పాన్స్ అందుకోకపోవడంతో విమర్శలు ఎదుర్కొన్నారు. ఇప్పుడు రాజేంద్రప్రసాద్.. మాస్ జాతర చూసి షాక్ అవ్వకపోతే ఇండస్ట్రీని ఏకంగా వదిలేస్తానని ప్రకటించారు. అయితే ప్రీ రిలీజ్ ఈవెంట్స్‌లో నటులు చేస్తున్న వ్యాఖ్యలు సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నా, రిస్క్ కూడా పెంచుతాయి. నాని సేఫ్ అయినా.. ప్రియదర్శిపై విమర్శలు వచ్చాయి. ఇప్పుడు మాస్ జాతర కంటెంట్ ఏమైనా తేడా కొడితే రాజేంద్రప్రసాద్ కూడా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని చెప్పాలి. మరి మాస్ జాతర ఎలా ఉంటుందో చూడాలి.

# ప్రదీప్ రంగనాథన్: హ్యాట్రిక్ 100 కోట్లు.. ఇదేం అరాచకం రా బాబు!



ఇండస్ట్రీలో ఫస్ట్ సినిమాతో హిట్ కొట్టడమే పెద్ద టాస్క్. అలాంటిది, చేసిన మొదటి మూడు సినిమాలూ బాక్సాఫీస్ దగ్గర 100 కోట్లు కొల్లగొట్టడం అంటే అది మామూలు విషయం కాదు, అదొక అరాచకం. ఇప్పుడు తమిళ్ యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ సరిగ్గా ఇదే ఫీట్ సాధించి, ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక యూనిక్ రికార్డ్ క్రియేట్ చేశాడు. ఈ రేంజ్ కన్సిస్టెన్సీ ఇప్పటివరకు ఏ యంగ్ హీరో చూపించలేదని చెప్పవచ్చు. అసలు ప్రదీప్ జర్నీనే చాలా ఇంట్రెస్టింగ్. డైరెక్టర్‌గా మారి, 'కోమలి'తో డీసెంట్ హిట్ కొట్టిన అతను, 'లవ్ టుడే'తో హీరోగా మారాడు. ఆ సినిమా కాన్సెప్ట్ ఫోన్లు మార్చుకోవడం, ఆ యూత్‌ఫుల్ టేకింగ్ తమిళనాడునే కాదు, తెలుగు రాష్ట్రాలను కూడా ఊపేసింది. చిన్న సినిమాగా రిలీజై, బాక్సాఫీస్ దగ్గర సునామీ సృష్టించి, ఈజీగా 100 కోట్ల క్లబ్‌లో చేరిపోయింది. ఆ ఒక్క సినిమాతో ప్రదీప్ ఓవర్ నైట్ స్టార్ అయ్యాడు. 'లవ్ టుడే' తర్వాత ప్రదీప్‌పై ప్రెషర్ మామూలుగా లేదు. "ఇది లక్ అంతే, నెక్స్ట్ సినిమాతో తేలిపోతాడు" అని చాలా మంది కామెంట్స్ చేశారు. కానీ, ప్రదీప్ ఆ ప్రెషర్‌ను చాలా కూల్‌గా హ్యాండిల్ చేశాడు. 'డ్రాగన్'తో మళ్లీ వచ్చాడు. ఈసారి యాక్షన్ జానర్ ట్రై చేశాడు. సినిమాకు మిక్స్‌డ్ టాక్ వచ్చినా, కలెక్షన్ల పరంగా మాత్రం దుమ్ము దులిపేసింది. తమిళ్, తెలుగు కలిపి ఈ సినిమా కూడా 100 కోట్ల మార్కును దాటేసింది. దీంతో, ప్రదీప్ కేవలం వన్ ఫిల్మ్ వండర్ కాదని ప్రూవ్ అయింది. ఇక ఇప్పుడు, రీసెంట్‌గా దీపావళికి రిలీజైన 'డ్యూడ్'తో ప్రదీప్ తన హ్యాట్రిక్‌ను పూర్తి చేశాడు. మైత్రీ మూవీ మేకర్స్ లాంటి బడా బ్యానర్‌లో వచ్చిన ఈ సినిమా, మొదటి నాలుగు రోజుల్లోనే 83 కోట్లకు పైగా గ్రాస్ కలెక్ట్ చేసి, ఈజీగా 100 కోట్ల క్లబ్‌లోకి దూసుకెళ్లింది. దీంతో, తన మొదటి మూడు సినిమాలతోనూ 100 కోట్లు కొట్టిన ఏకైక ఇండియన్ యాక్టర్‌గా ప్రదీప్ రికార్డ్ క్రియేట్ చేశాడు. అతను పక్కాగా యూత్ పల్స్ పట్టుకున్నాడు.

వాళ్లకు కనెక్ట్ అయ్యే కాన్సెప్టులు, రిలేటబుల్ క్యారెక్టర్లు, ఫ్రెష్ స్క్రీన్‌ప్లే.. ఇదే అతని బలం చెప్పవచ్చు. దానికి తోడు, తన సినిమాలకు సంబంధించిన రైటింగ్ భాగంలో తన సలహాలు ఇవ్వడం వంటివి కూడా ప్లస్ అవుతోంది. ఒక రకంగా దర్శకుడు వేరేవారైనా తన విజన్‌ను స్క్రీన్ మీదకు పర్ఫెక్ట్‌గా వచ్చేలా సపోర్ట్ చేస్తున్నాడు. ఇక ఈ హ్యాట్రిక్ 100 కోట్ల సక్సెస్ అతనిపై అంచనాలను, బాధ్యతను మరింత పెంచింది. మరి, ఈ స్ట్రీక్‌ను అతను నెక్స్ట్ ఎలా కంటిన్యూ చేస్తాడో చూడాలి.

# జోరువానలో సర్వేపల్లి రిజర్వాయర్ కట్టపైకి సోమిరెడ్డి

## - ప్రమాదభరితంగా మారిన నేపథ్యంలో పరిశీలన

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మోంథా తుఫాన్ తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో సర్వేపల్లి రిజర్వాయర్‌ను సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. 25 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించే కీలక జలవనరులు నిధి అని తెలిపారు. కనిగిరి రిజర్వాయర్ తర్వాత పెద్ద చెరువు అని అన్నారు. 1.7 టీఎంసీ నిల్వ వుండగా ముందు జాగ్రత్తగా విడుదల చేసి 1 టీఎంసీకి తగ్గించాం,కట్ట ప్రమాదకర పరిస్థితిలో ఉంటే ఇటీవలే పలు చోట్ల గండ్లు పూడ్చి మరమ్మతులు చేయించాం, రిజర్వాయర్ కట్ట ప్రమాదకరంగా ఉందని ఎప్పటి నుంచో చెబుతున్నాం, 2019కి ముందే చంద్రబాబు నాయుడిని కట్ట మీదకు తీసుకొచ్చి చూపించాం, చంద్రబాబు నాయుడు పరిస్థితిని పరిశీలించి రిజర్వాయర్ ఆధునికీకరణకు నిధులు మంజూరు చేశారు. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వ హయాంలో పనులను నిర్లక్ష్యం చేశారు. ప్రస్తుతం రిజర్వాయర్ ప్రమాదకర పరిస్థితిలో ఉంది. ఆధునికీకరణ పనులు అత్యవసరంగా చేపట్టాలని





ప్రభుత్వానికి నివేదించాం. నిధులు మంజూరుకు సంబంధించి ఫైల్ ఫైనాన్స్ సెక్రటరీ వద్ద పెండింగ్‌లో ఉంది. వైసీపీ హయాంలో ఏది అవసరమో, ఏది ఆలస్యంగానైనా చేయవచ్చనే అంశాలను గుర్తించలేదు. డబ్బులు ఎక్కువగా మిగిలే పనులే చేశారు. రైతుల ప్రయోజనాలు, ప్రజల అవసరాలు వారికి పట్టలేదు, తిరుమలమ్మపాళెం వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి 2019లోనే నిధులు మంజూరు చేయించి టెండర్లు పిలిపించాం. కాంట్రాక్టర్ అగ్రిమెంట్ పూర్తి చేసుకుని మెటీరియల్ తొలి పనులు ప్రారంభించే సమయంలో ప్రభుత్వం మారింది. వైసీపీ హయాంలో బ్రిడ్జి నిర్మాణం అడుగు ముందుకు పడలేదు. మనుబోలు మండలంలో 20 వేల ఎకరాలకు సాగునీరు అందించే దేగపూడి - బండేపల్లి కాలువను సైతం పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. 35 శాతం చేసిన పనులను తోడేరు రెడ్డి అర్థంతరంగా నిలిపేశారు. సర్వేపల్లి కాలువనూ పట్టించుకోలేదు. తిరుమలమ్మపాళెం హైలెవల్ బ్రిడ్జి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది.

దేగపూడి - బండేపల్లి కాలువదీ అదే పరిస్థితి,సోమశిల దక్షిణ కాలువను అమ్మవారిపాళెం చిన్న చెరువు వరకు పూర్తి చేశాం..ఇంకా అమ్మవారిపాళెం పెద్దచె రువు, ప్రభగిరిపట్నం, కందమూరు చెరువులకు నీళ్లు అం దించాల్సి వుంది..అక్కడ పనులను అర్థంతరంగా ఆపేశారు. ఇప్పుడు అన్ని పనులను రీస్టార్ట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొన్న సీఎం చంద్రబాబు నాయుడు విశ్వసముద్ర పరిశ్రమ వద్దకు వచ్చినప్పుడు ఈ పెండింగ్ పనులకు సంబంధించి వినతులు సమర్పించాను. అన్ని పనులకు నిధులు సాధిం చుకుని పూర్తి చేస్తామనే నమ్మకం ఉంది. నవంబర్ నెలలోనూ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి అని తెలిపారు.

# మంత్రి నారాయణ వ్యూహాత్మక ఆలోచనలతో తుఫాన్ విపత్కర పరిస్థితులకు చెక్

## - మంత్రి ఆదేశాలతో క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న టిడిపి శ్రేణులు, అధికారులు - పునరావాస కేంద్రాల్లో వసతులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్న కమిషనర్ నందన్ - క్షేత్రస్థాయిలో సహాయక చర్యలను ముమ్మరం చేసిన టిడిపి శ్రేణులు







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వ్యూహాత్మక ఆలోచనలు సత్ఫలితాలను ఇచ్చాయి. విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు ఎదుర్కోవాల్సిన చర్యలను ముందస్తుగా చేపట్టడంతో ప్రస్తుతం నెల్లూరు ప్రజలంతా ఎలాంటి టెన్షన్ లేకుండా ఉన్నామంటున్నారు. మంత్రి నారాయణ ముందుచూపు మేరకు తూఫా హెచ్చరికలకు ముందే అధికారులను ఆదేశించి ఎప్పటికప్పుడు కాలువల్లో పూడికలు తీయించడం వల్ల ప్రస్తుతం కురుస్తున్న మొంథా తుఫాన్‌తో వచ్చే నీరు నిల్వ లేకుండా సులువుగా దిగువకు వెళ్ళిపోతుంది. దీంతో పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేదంటూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి నారాయణ ఎప్పటికప్పుడు నెల్లూరులో పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గంట గంటకు అధికారులు, టిడిపి శ్రేణులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ చేపట్టాల్సిన చర్యలపై దిశ నిర్దేశం చేస్తున్నారు. దీంతో నెల్లూరు సిటీ పరిధిలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి కమిషనర్ నందన్ దగ్గరుండి వసతులను కల్పిస్తున్నారు. నెల్లూరు నగర ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది పడకూడదన్న మంత్రి నారాయణ ఆదేశాల మేరకు అధికారులు, టిడిపి శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించి తుఫాన్ విపత్కర పరిస్థితిలను ఎదుర్కొనేందుకు సర్వం సిద్ధం చేస్తూ ప్రజలకు భరోసాగా నిలుస్తున్నారు. 24 గంటలు పాటు నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు సహాయక చర్యలు అందుతున్నాయి. నెల్లూరు సిటీ పరిధిలో చేపడుతున్న సహాయక చర్యలు, అధికారులు చేపట్టాల్సిన పనులు, క్షేత్రస్థాయిలో టిడిపి శ్రేణులు చేస్తున్న సేవలు, ఇతర అంశాలపై మంత్రి నారాయణ ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేస్తూ టెలి కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలు అందజేస్తున్నారు. పునరావాస కేంద్రాల్లో బస చేస్తున్న వారికి మూడు పూట్ల ఆహారం ఏర్పాటు చేయాలని, వసతులు కల్పించాలని మంత్రి ఆదేశించారు. విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధమైన అధికారులను, టిడిపి శ్రేణులను అభినందిస్తూ, మరోవైపు ప్రజలకు తానున్నానంటూ ధైర్యం ఇస్తూ మంత్రి నారాయణ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మంత్రి ఆదేశాల మేరకు టిడిపి శ్రేణులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సహాయక చర్యలు చేపడుతున్నారు. డివిజన్లలో పలుచోట్ల పడిపోయిన పెద్ద పెద్ద చెట్లను తొలగించడంతోపాటు, అక్కడక్కడ గాలులకు నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను సరి చేయిస్తున్నారు. ఆయా డివిజన్లోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు భోజనం ప్యాకెట్లను అందించడం ఇతర సహాయక చర్యలు చేపట్టడం వారికి ధైర్యం చెప్పడం వంటి కార్యక్రమాలను మంత్రి ఆదేశాల మేరకు టీడీపీ నేతలు చేస్తున్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది వచ్చినా అధికారులకు తెలియజేయాలంటూ ప్రజలకు మంత్రి సూచిస్తున్నారు.

# ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చా..





**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చామని నాయుడుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట మొంత తుఫాన్ ప్రభావం దృష్టిలో ఉంచుకొని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ మంగళవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. మంగళవారం ఈ సందర్భంగా ఎంఎల్ఏ డా.విజయశ్రీ దొరవరిసత్రం మండలంలోని తనయాలి వంతెనతోపాటు, సూళ్లూరుపేట మండలంలోని మంగళంపాడు, దొండ కలువ ప్రాంతాలను సందర్శించి, ప్రస్తుత పరిస్థితులను, రెస్క్యూ ఆపరేషన్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ పర్యటనలో నదీ, కాలువల నీటి మట్టాలు, ముంపు పరిస్థితులు,ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలపై అధికారులతో చర్చించారు. నియోజకవర్గంలో ప్రాణ నష్టం కానీ, ఆస్తి నష్టం జరగకూడదని ఆమె అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సులూరుపేట ఆర్డిఓ, తహసిల్దార్, సిఐ మండల ప్రత్యేక అధికారులు, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు, వైద్య శాఖ, వ్యవసాయ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అధికారులు సమన్వయంతో చేపడుతున్న సహాయక చర్యలపై ఎమ్మెల్యే సంపూర్ణ సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ అంశాలను వెల్లడించారు. ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యం మా నాయకులు నారా చంద్రబాబు నాయుడు మరియు తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి అధికారి సిద్ధంగా ఉన్నారన్నారు.ప్రజల భద్రత ఒక్కటే మా ప్రథమ లక్ష్యం అని నష్టం నివారణ ఇప్పటివరకు నియోజకవర్గంలోని ఆరు (6) మండలాల్లో ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకపోవడం సంతృప్తికరం వ్యక్తం చేస్తూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. పునరావాస ఏర్పాట్లు అత్యవసర పరిస్థితుల్లో ప్రజల కోసం అన్ని తాత్కాలిక పునరావాస కేంద్రాలను పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచామని తెలిపారు. ప్రజలకు కీలక సూచనలు ఎమ్మెల్యే డా.విజయశ్రీ నియోజకవర్గ ప్రజలకు చేసిన ముఖ్య విజ్ఞప్తి.

1.సురక్షిత ప్రాంతాలకు తరలింపు: అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదకరమైన ప్రాంతాల్లో ఉండకుండా,వెంటనే అధికారులు సూచించిన సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లండి. 2.అప్రమత్తత రాబోయే 24 గంటలు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి, ముఖ్యంగా తక్కువ ఎత్తులో ఉండే ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 3.సమాచారం అందించండి ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే,తక్షణమే హెల్ప్‌లైన్‌లకు స్థానిక అధికారులకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు సమాచారం అందించగలరు. ప్రతీ ప్రాణం మాకు విలువైనది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని డా.నెలవల విజయశ్రీ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్,టిడిపి నాయకులు కొక్కు శంకరయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 500 గిరిజనులకు గొడుగులు, దుప్పట్లు పంపిణీ

**మనుబోలు, (రాజధాని వార్తలు):** మండల కేంద్రంలోని మనుబోలులో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సి ఆర్ ఆర్ కళ్యాణమండపం అధినేత చేరెడ్డి పద్మనాభ రెడ్డి ఆధ్వర్యంలో గిరిజనులకు దుప్పట్లు గొడుగులు భోజనమును పంపిణీ చేశారు. మూడు రోజులకే కురుస్తున్న వర్షాలకు చలిగాలులు వీయడంతో గిరిజనులు చలికి తట్టుకో లేకపోతుండేవారు. ఇది గమనించిన పద్మనాభరెడ్డి 500 మందికి దుప్పట్లను గొడుగులను అందజేశారు. వారందరికీ భోజనమును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణయ్య పొదలకూరు సిఐ శివరామ కృష్ణారెడ్డి ఎస్ఐ శివ రాకేష్ టిడిపి నాయకులు శివుడు రాజా గౌడ్ సాని వెంకటరమణయ్య మాపూరు ధనుంజయ రెడ్డి గుంజి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# "వరద ప్రభావిత ప్రాంతాలలో కాకాణి పర్యటన"





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. తుఫాను నేపథ్యంలో జిల్లా ప్రజలకు ఎవ్వరికీ ఏ అవసరం వచ్చినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని ప్రకటన. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజల అవసరాల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా, తగు చర్యలు చేపట్టేందుకు అందుబాటులో ఉంటామని, ఎప్పుడైనా ఎవరైనా +91 8712603258 నెంబర్‌కు కాల్ చేస్తే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్పందించి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని భరోసా కల్పించిన కాకాణి. ఉధృతంగా ప్రవహిస్తున్న కనుపూరు చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించి, స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్న కాకాణి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఆందోళనకు గురి కాకుండా, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించిన కాకాణి. మా నాయకుడు వై.యస్.జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా, అండగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నాం. వరద ప్రభావిత ప్రాంతాల పరిస్థితిని పార్టీ శ్రేణులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ముందస్తు చర్యలు చేపడుతున్నాం. రాత్రికి తుఫాను తీరం దాటుతుందన్న వార్తల నేపథ్యంలో మరో 24 గంటలు ప్రజల అప్రమత్తంగా ఉండాలి. అవసరమైతే తప్ప బయటకు వెళ్ళకండి, చెట్ల కింద, కరెంటు స్తంభాల కింద నిలబడవద్దు. వృద్ధులు, వ్యాధిగ్రస్తులు, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అవసరమైన మందులు, నిత్యవసర వస్తువులు, కూరగాయల అందుబాటులో ఉంచుకోండి. తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లి సురక్షితంగా ఉండండి. ముంపు ప్రాంతాల్లో నివసించే ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లి సురక్షితంగా ఉండండి. విపత్కర పరిస్థితులలో నాడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం



తీసుకున్న అనేక నిర్ణయాల వల్ల, ప్రజలు ఇప్పటికీ ఇబ్బందులకు గురి కాకుండా ఉండే అవకాశాలు ఏర్పడ్డాయి. జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నాడు - నేడు నిర్ణయంతో ప్రభుత్వ స్కూళ్లకు అన్ని వసతులు ఏర్పడ్డాయి. తుఫాన్లు లాంటివి సంభవించినప్పుడు ప్రభుత్వ స్కూళ్లను పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేసుకునే వెసలుబాటు కలిగింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను స్కూళ్లకు తరలించి, చేతులు దులుపుకోకుండా, అధికారులు అవసరమైన భోజన, వసతి సదుపాయాలు ఏర్పాటు చేయాలి. పునరావాస కేంద్రాలలో అంటువ్యాధులు ప్రబలకుండా శుభ్రంగా ఉండేలా, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కోరుతున్నా. సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో, ప్రజలకు సచివాలయ ఉద్యోగుల ద్వారా సమగ్రంగా సేవలు అందించే అవకాశం ఏర్పడింది. ఉద్యోగులందరూ పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించి, ప్రజలకు అండగా నిలవాలని కోరుతున్నా.. ప్రజలకు ఏ అవసరం వచ్చినా, ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేసి అన్ని విధాలా ఆదుకోవాలి. తుఫాను నేపథ్యంలో ఎటువంటి ఆందోళనకు గురి కాకుండా, ధైర్యంగా ఉండవలసిందిగా, ప్రజలకు ఏ అవసరం వచ్చినా, సహాయం అందించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నాం.

# నేదురుమల్లికి కృతజ్ఞతలు తెలిపిన నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు అభిరామ్



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు గానుగ వెంకటబాబు (అభిరామ్) నేదరుమల్లి నివాసంలో డక్కిలి మండలం అధ్యక్షులు చింతల శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో 100 మంది యువతతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుత్యం అందజేసి నాపై నమ్మకంతో నియోజకవర్గం అధ్యక్ష పదవికి కృషి చేసిన నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు వెంకటబాబు (అభిరామ్) మాట్లాడుతూ నాకు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పదవి రావడానికి కృషి చేసిన నియోజకవర్గ నాయకులకు, మండల నాయకులకు, ముఖ్యంగా డక్కిలి యువ నాయకులు మాదిరెడ్డి మునిరామ్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని జరగబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి గెలుపుకు యువత శ్రీకారం చుట్టుబోతుందని,అదేవిధంగా వెంకటగిరి నియోజకవర్గంలో ప్రజలకు నేదురుమల్లి కుటుంబం చేసిన మేలు మరలా ఒక్కసారి గుర్తు చేస్తూ రానున్న ఎన్నికలలో రామ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేయడానికి యువత సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారాయణ వ్యూహాత్మక ఆలోచనలతో తుఫాన్ విపత్కర పరిస్థితులకు చెక్

**- గంట గంటకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా నెల్లూరు అధికారులకు, టీడీపీ శ్రేణులకు సూచనలు చేస్తున్న మంత్రి నారాయణ - మంత్రి ఆదేశాలతో క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న టిడిపి శ్రేణులు, అధికారులు - పునరావాస కేంద్రాల్లో వసతులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్న కమిషనర్ నందన్ - క్షేత్రస్థాయిలో సహాయక చర్యలను ముమ్మరం చేసిన టిడిపి శ్రేణులు**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వ్యూహాత్మక ఆలోచన లు సత్ఫలితాలను ఇచ్చాయి. విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు ఎదుర్కోవాల్సిన చర్యలను ముందస్తుగా చేపట్టడంతో ప్రస్తుతం నెల్లూరు ప్రజలంతా ఎలాంటి టెన్షన్ లేకుండా ఉన్నామంటున్నారు. మంత్రి నారాయణ ముందుచూపు మేరకు తూఫా హెచ్చరికలకు ముందే అధికారులను ఆదేశించి ఎప్పటికప్పుడు కాలువల్లో పూడికలు తీయించడం వల్ల ప్రస్తుతం కురుస్తున్న మొంథా తుఫాన్‌తో వచ్చే నీరు నిల్వ లేకుండా సులువుగా దిగువకు వెళ్ళిపోతుంది. దీంతో పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేదంటూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి నారాయణ ఎప్పటికప్పుడు నెల్లూరులో పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గంట గంటకు అధికారులు , టిడిపి శ్రేణులతో టెలికాన్ఫూరెన్స్ ద్వారా పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ చేపట్టాల్సిన చర్యలపై దిశ నిర్దేశం చేస్తున్నారు. దీంతో నెల్లూరు సిటీ పరిధిలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి కమిషనర్ నందన్ దగ్గరుండి వసతులను కల్పిస్తున్నారు. నెల్లూరు నగర ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది పడకూడదన్న మంత్రి నారాయణ ఆదేశాల మేరకు అధికారులు, టిడిపి శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించి తుఫాన్ విపత్కర పరిస్థితిలను ఎదుర్కొనేందుకు సర్వం సిద్ధం చేస్తూ ప్రజలకు భరోసాగా నిలుస్తున్నారు. 24 గంటలు పాటు నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు సహాయక చర్యలు అందుతున్నాయి. నెల్లూరు సిటీ పరిధిలో చేపడుతున్న సహాయక చర్యలు, అధికారులు చేపట్టాల్సిన పనులు, క్షేత్రస్థాయిలో టిడిపి శ్రేణులు చేస్తున్న సేవలు, ఇతర అంశాలపై మంత్రి నారాయణ ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేస్తూ టెలి కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలు అందజేస్తున్నారు. పునరావాస కేంద్రాల్లో బస చేస్తున్న వారికి మూడు పూట్ల ఆహారం ఏర్పాటు చేయాలని, వసతులు కల్పించాలని మంత్రి ఆదేశించారు. విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధమైన అధికారులను, టిడిపి శ్రేణులను అభినందిస్తూ, మరోవైపు ప్రజలకు తానున్నానంటూ ధైర్యం ఇస్తూ మంత్రి నారాయణ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మంత్రి ఆదేశాల మేరకు టిడిపి శ్రేణులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సహాయక చర్యలు చేపడుతున్నారు. డివిజన్లలో పలుచోట్ల పడిపోయిన పెద్ద పెద్ద చెట్లను తొలగించడంతోపాటు, అక్కడక్కడ గాలులకు నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను సరి చేయిస్తున్నారు. ఆయా డివిజన్లోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు భోజనం ప్యాకెట్లను అందించడం ఇతర సహాయక చర్యలు చేపట్టడం వారికి ధైర్యం చెప్పడం వంటి కార్యక్రమాలను మంత్రి ఆదేశాల మేరకు టీడీపీ నేతలు చేస్తున్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది వచ్చినా అధికారులకు తెలియజేయాలంటూ ప్రజలకు మంత్రి సూచిస్తున్నారు.

# నార్త్ రాజుపాలెం పునరావాస కేంద్రంలో భోజనం, దుప్పట్లు అందించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కొడవలూరు మండలంలోని నార్త్ రాజుపాలెంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఆశ్రయం పొందుతున్న వినాయక నగర్ కాలనీకి చెందిన దాదాపు 90 మందికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి భోజనం మరియు దుప్పట్ల పంపిణీ చేశారు.

పునరావాస కేంద్రాల వద్ద విద్యుత్ అంతరాయ సమస్యలు ఎదురైతే జనరేటర్లు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ప్రతి పునరావాస కేంద్రం వద్ద వైద్య సిబ్బంది పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉంటున్న వారికి సురక్షిత మంచినీళ్లు, నాణ్యమైన భోజన వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొడలూరు మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఎంపీటీసీ కరకట్ట మల్లికార్జున్, తువ్వర ప్రవీణ్, బండి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు నగరంలో మెంతాన్ తుఫాన్ ప్రభావిత లోతట్టు ప్రాంతాల్లో బాధితులకు అండగా నిలబడిన వైస్సార్సీపీ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**- 4000 మందికి భోజనాలు, ఇంటి మీద కప్పుకోవడానికి పట్టలు అందచేత**

**- 3, 4, 5, 42, 47, 49, 52, 53, 54 డివిజన్లలోని బాధితులను గుర్తించి సహాయ సహకారాలు అందించేందుకు ఏర్పాట్లు - జోరు వర్షంలో సైతం**










**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగర నియోజకవర్గంలోని 48 డివిజన్ పొర్లుకట్ట, 49 డివిజన్ ఆరవ పాలెంలో 42వ డివిజన్ కార్పొరేటర్ కరీముల్లా,వై సి పి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సిద్దిక్, ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కృష్ణారెడ్డి మరియు వైస్సార్సీపీ నాయకులతో కలిసి మెంతాన్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర కార్యదర్శి పెర్నేటి కోటేశ్వర్ రెడ్డితో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్వయంగా పర్యటించి పేదలను పలకరించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి బాధిత ప్రజల సమస్యలను చంద్రశేఖర్ రెడ్డి అడిగి తెలుసుకొని సహకారం అందిస్తామని తెలియచేసారు. తుఫాన్ కారణంగా ఇబ్బంది పడుతున్న వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వరద ప్రాంతాల్లో ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి సేవలందిస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఈరోజు నెల్లూరు నగర నియోజకవర్గంలోని తుఫాన్ ధాటికి ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు.

నెల్లూరు నగర నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఇబ్బంది పడుతున్న వారికి అండగా 4 వేల ఆహార పొట్లాలు అందజేయనున్నామని తెలిపారు. తుఫాను దాటికి ఇబ్బంది పడుతున్న నగర నియోజకవర్గ ప్రజలకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యవసర టోల్ ఫ్రీ నెంబర్ 8919999833ను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. అత్యవసర సహాయం కావాల్సి వైఎస్ఆర్సిపి ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేస్తే..వారికి సహాయ చర్యలు అందిస్తామని తెలిపారు. మెంతాన్ తుఫాన్ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు వహించాలని సూచించారు.

# ఒక్క తుఫాన్‌ను కాదు షేర్ ఖాన్ 100 తుఫాన్‌లను రమ్మను..బాటిల్ కొడితే చాలు తగ్గేదేలే


**- నీళ్లలో అయినా సరే రోడ్డు మీద అయినా సరే వెల్లికిలా అయినా సరే బోర్లా అయినా సరే, కూర్చుని అయినా సరే, వంగి అయినా సరే, వళ్ళు తడిచినా ప్రాణం పోయినా సరే ఎలా అయినా సరే పడుకునేది పడుకునేదే**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఓ వైపు మొంథా తుఫాన్ ప్రభావంతో నెల్లూరు జిల్లా వ్యాప్తంగా సాధారణ ప్రజలు భయంతో వణికి పోతుంటే తాగుబోతులు మాత్రం తుఫాన్ వచ్చినా, వరదలు వచ్చినా మేము తగ్గేదేలే, తాగేది ఆపేదేలే చచ్చిపోయినా పడిన చోట నుంచి లేచేదేలే అంటున్నారు...ఎవరా తాగుబోతులు ఎక్కడా దృశ్యాలు మీరే చూసేయండి..నెల్లూరు నగరంలోని నగర డిఎస్పి కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారి పక్కనే ఓ తాగుబోతు ఫుల్‌గా మద్యం సేవించి రోడ్డుపై బోర్లా పడిపోయాడు, అటు వైపుగా వెళ్లే వాహనదారులు పాదచారులు అతని పరిస్థితి చూసి దగ్గరకు కూడా వెళ్లే సాహసం చేయలేదు, ఓవైపు ఎడతెరిపిలేని వర్షానికి నీటి ప్రవాహం అంతకంతకు పెరుగుతున్నా చలనం లేని స్థితిలో తాగుబోతు వ్యక్తి మరి కొద్దిసేపు అలానే ఉంటే ఆ నీటి ప్రవాహం అతన్ని ముంచేసేదే, అనంతరం అటుగా వెళుతున్న ఓ జర్నలిస్టు ఆ వ్యక్తిని చూసి అతనికి ఏదైనా సహాయం చేద్దామని దగ్గరకు వెళ్లి ఒక్కసారిగా షాక్ అయ్యాడు, ఇంతకు అతను బ్రతికి ఉన్నాడా, అతని పరిస్థితి చూసి సేవ్ చేసాడు.

# మేకపాటి రాజమోహన్ రెడ్డితో మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మర్యాదపూర్వక భేటీ





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పెద్దలు, మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డిని నెల్లూరు డైకస్ రోడ్‌లోని వారి నివాసంలో మాజీ మంత్రివర్యులు, వైసీపీ రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రస్తుతం జిల్లా, రాష్ట్రంలో నడుస్తున్న రాజకీయాల గురించి రాజమోహన్ రెడ్డితో చర్చించుకున్నారు. ఈ భేటీలో ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, వైసీపీ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావు, %APLDA% ఏపిఎల్‌డిఏ ఛైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, వైసీపీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పచ్చిపాల రాధాకృష్ణ రెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు కలువ బాల శంకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ వైఎస్ ఆర్‌టియుసి అధ్యక్షులు బిరదవోలు రూప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, దోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699

# ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

## - బలహీనంగా ఉన్న కాలువ గట్లు, ముంపు ప్రాంతాలు  పరిశీలన







**సామర్లకోట, (రాజధాని వార్తలు):** మొంథా తుఫాను నేపథ్యంలో సామర్లకోట మండలంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప సుడిగాలి పర్యటన చేశారు. సామర్లకో మండలం, పట్టణ పరిధిలో బలహీనంగా ఉన్న ఏలేరు కాలువ గట్లను, లోతట్టు ప్రాంతాలను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మంగళవారం పరిశీలించారు. వెంకట కృష్ణ రాయపురం, సత్యవరపు పేటలో ఉన్న ఏలేరు కాలవ గట్టు బలహీనంగా ఉండటం పట్ల గట్టు పటిష్ట చర్యలను దగ్గరుండి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులకు, గ్రామ పంచాయితీ సిబ్బందికి ఆయన భద్రతకు సభందించి సూచనలు అందించారు. కాలువను ఆనుకుని ఉన్న కుటుంబాల పట్ల జాగ్రత్తలు వహించాలని, అవసరమైన కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఇంకా సామర్లకోట పట్టణం లోని పిఠాపురం రోడ్డులోని టిడ్కో గృహ సముదాయాలను, జి రాగంపేట రోడ్డులోని జగనన్న కాలానీల్లో ఎమ్మెల్యే పర్యటించి ఏలేరు వరద జలాలు కాలానీల్లోకి ప్రవేశిస్తున్న కారణంగా ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసినందున తుఫాను కారణంగా ఇబ్బంది పడకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీవిద్య, నియోజకవర్గ యువ నాయకులు నిమ్మకాయల రంగనాగ్, తెదేపా నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమార స్వామి, అందుగుల జార్జి చక్రవర్తి, బలుసు వాసు, మాజీ కౌన్సిలర్ పితాని సూర్యనారాయణ, గ్రామ తెదేపా నాయకులు, విఆర్వో, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# దబ్బ కాలువపై అధికారుల ప్రత్యేక దృష్టి



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో ఉన్న ఏలేరు దబ్బ కాలువపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. గతంలో ఇదే దబ్బ కాలువకు గండి ఏర్పడి గ్రామంలోకి వరద జలాలు చేరుకున్న సందర్భాన్ని దృష్టిలో ఉంచుకుని పెద్దాపురం ఆర్డివో కె శ్రీరమణి మంగళవారం దబ్బ కాలువను మాతిమాటికీ సందర్శించి వరద పరిస్థితిని అంచనా వేశారు. అలాగే పెద్దాపురం మండల పరిధిలోని వడ్లమూరు, దివిలి, తదితర ఏలేరు లోతట్టు గ్రామాల్లో ఆర్డివో శ్రీ రమణి, తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, ఎస్ఐ వి మౌనికలు ఇరిగేషన్, పంచాయితీలు, ఉపాధి హామీ సిబ్బందితో కలసి పరుటించి ముంపు ప్రమాద ప్రాంతాలను గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలను సమీపంలోని పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేపట్టారు.

# పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఆనందరావు : ఎంపీ హరీష్ బాలయోగి





**అమలాపురం, (రాజధాని వార్తలు):** తుఫాన్ ప్రభావంతో తీర ప్రాంత గ్రామాలలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించగా ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఎంపీ హరీష్ బాలయోగి మంగళవారం ఆ పునరావాస కేంద్రాలను పరిశీలించారు. ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని తాళ్ళరేవు మండలం లక్ష్మీపతిపురం పాఠశాలలో ఏర్పాటు చేసిన తుఫాను పునరావాస కేంద్రాన్ని ఎంపీ గంటి హరీష్ బాలయోగి, స్థానిక ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుతో కలిసి పరిశీలించారు.

అక్కడకు చేరుకున్న ప్రజలకు ఎంపీ హరీష్ బాలయోగి భోజనాలను వడ్డించారు. పరిస్థితులను ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను అప్రమత్తం చేశారు. పునరావాస కేంద్రాలలోని ప్రజలకు ఎటువంటి అసౌక ర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని ఎంపీ కోరారు. అల్లవరం మండలం నక్కా రామేశ్వరం, ఓడలరేవులోని తుఫాన్ షెల్టర్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు మంగళవారం పరిశీ లించి ప్రజలతో మాట్లాడారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తుఫాన్ తీరం దాటి ప్రభావం తగ్గే వరకు పునరావాస కేంద్రాల లోనే ఉండాలని ప్రజలను కోరారు. ఆయన వెంట మెట్ల రమణ బాబు, అమ్మూడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు రాజు, కడలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణముఖి నదిని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ షేక్. ఫజులుల్లా








**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** బంగాళాఖాతంలో ఏర్పడ్డ మొంథా తుఫాన్ నేపథ్యంలో మంగళవారం తిరుపతి జిల్లా నాయుడుపేట పురపాలక సంఘ పరిధిలోని స్వర్ణముఖి నది నీటి ప్రవాహాన్ని మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు.మొంథా తుఫాన్ ప్రభావంతో రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు స్వర్ణముఖి నదిని పరిశీలించి చుట్టుపక్క ప్రజల్ని అప్రమత్తంగా ఉండాలని ప్రజల సహాయార్థం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన (08623 248084) నంబర్‌కు ఫోన్ చేసి వెంటనే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. అంతేకాకుండా అత్యవసరమైతే తప్ప మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పట్టణ ప్రజలు ఎవ్వరు ఇళ్ల నుండి బయటకు రావద్దని కమీషనర్ ఫజులుల్లా ప్రజలను కోరారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan